

# వికీపీడియాతో విజయవంతంగా పని చేయడం ఎలా

గ్యాలరీలు, గ్రంథాలయాలు, భాండాగారాలు, సంగ్రహాలయాలు, విద్యాసంస్థలకు మార్గదర్శిని

THE CENTRE FOR internet & society

Access To Knowledge

# వికీపీడియా అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుంది

**వికీమీడియా వెబ్సైట్లు నెలకు 50 కోట్ల వీక్షకుల సంఖ్య కలిగివున్నాయి**

ప్రతి మనిషి ఒక సంపూర్ణ విజ్ఞానభాండారాన్ని అందరితో పంచుకోగలడో అలాంటి ప్రపంచాన్ని ఊహించండి.
ఆ ఆశయానికి మేం నిబద్ధులం.

* వికీపీడియా స్వేచ్ఛగా అంతర్జాలంలో అందుబాటులో ఉన్న విజ్ఞాన సర్వస్వము. వికీమీడియా ఉద్యమం యొక్క సుపరిచితమైన ప్రాజెక్టు వికీపీడియా. ఆ ఉద్యమంలో మూల పత్రాలు, పుస్తకాలు ఉండే వికీసోర్సు, సార్వజనీనంగా అందుబాటులో ఉండే డేటాసెట్లు కలిగివున్న వికీడేటా, మీడియా భాండాగారమైన వికీమీడియా కామన్స్ వంటి స్వేచ్ఛా విజ్ఞాన ప్రాజెక్టుల కుటుంబం కూడా ఉన్నాయి.

* సంపూర్ణ మానవ విజ్ఞానం స్వేచ్ఛగా మానవులందరికీ లభించేలా చేయడం వికీమీడియా ఉద్యమ లక్ష్యం.

* మిగిలిన అన్ని వికీమీడియా ప్రాజెక్టుల్లాగానే వికీపీడియా కూడా స్వేచ్ఛా విజ్ఞాన ఉద్యమంలో భాగం, కనుక ఓపెన్ లైసెన్సు చేయబడిన సమాచారమే కలిగివుంటుంది, తద్వారా దాన్ని ఇతరులు స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చు.

* వికీమీడియా వెబ్సైట్లను ప్రతి నెలా 50 కోట్లమంది వీక్షిస్తూంటారు, ఇంకెంతో మంది దానిలో సమాచారం మిర్రర్ సెట్ల ద్వారా, ఆఫ్లైన్ కాపీల ద్వారా పొందుతూంటారు. చేరుకునేందుకు కష్టమైన సమూహాలు ఈ సమాచారాన్ని  చేరుకునే మార్గాలు అన్వేషించే ఎన్నో పథకాలను వికీమీడియా ఫౌండేషన్ మద్దతునిస్తుంది.

* ఉదాహరణకు వికీపీడియా జీరో పథకం ద్వారా మొబైల్ సంస్థల నిర్వాహకులు అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దింపుకునే భత్యం (డౌన్లోడ్ అలోవెన్స్) ద్వారా కాకుండా వికీపీడియా ఉపయోగించడాన్ని ఉచితం చేశారు. అలానే జాలేతర ప్రయత్నాల ద్వారా వికీపీడియా కాపీలను లాప్ టాప్ లకు ఎక్కించేవీ ఉన్నాయి.

*సీఐఎస్ ఏ2కే అనేది భారతీయ భాషల్లో, దక్షిణాసియాలో స్వేచ్ఛా విజ్ఞాన ఉద్యమం అభివృద్ధి చెందడానికి ఉత్ప్రేరణ చెందేలా కృషి చేస్తుంటుంది. వికీపీడియాతో సాంస్కృతిక సంస్థలు విజయవంతంగా పనిచేయడంలో మేము తోడ్పడతాము, మాతో పనిచేయడం ద్వారా  మీరు మొత్తం వికీపీడియా సముదాయంతో కలవవచ్చు మరియు  లెక్కించదగ్గ, నివేదించదగ్గ పద్ధతిలో ప్రభావాన్ని మీరు చూపించగలరు.



క్రైస్ట్ విశ్వవిద్యాలయంతో  ఏర్పడిన భాగస్వామ్యం ద్వారా సీఐఎస్ ఏ2కే  వివిధ భారతీయ భాషలలో వికీపీడియా వినియోగించడం, వికీలో రచనలు చేయడం వంటి విషయాలపై వీడియో ట్యుటోరియల్స్ రూపొందిస్తున్నారు. వివిధ భాషలలో రూపొందిస్తున్న ఈ వీడియోల నిర్మాణానికి వికీపీడియా వాలంటీర్లు, సంస్థ ఉద్యోగులు, విశ్వ విద్యాలయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఈ కృషిలో విశేషంగా కృషిచేస్తున్నారు. ఈ ట్యుటోరియల్స్ వివిధ భాషలలో వికీపీడియా పట్ల అవగాహన పెరగటానికి, వికీలో రచనలు చేయడం విషయంలో కొత్త వారికి మార్గదర్శకంగా ఉండేందుకు ఉద్దేశించినవి. ఎడిటదాన్లు, అవగాహనా సదస్సులు శిక్షణా కార్యక్రమాలు వంటి ఆఫ్ వికీ కార్యక్రమాలలోనే కాక అంతర్జాలంలోనూ అందుబాటులో ఉండి ఉపకరిస్తాయి.
కళాశాలకు చెందిన గ్రీన్ వ్యూ స్టూడియోలో వీడియోల ప్రణాళిక, చిత్రీకరణ వంటివి జరుపుకున్నారు. కళాశాల విద్యార్థులు ఈ వీడియోల్లో నటించడం, గాత్రదానం వంటివి చేశారు. ఈ వీడియోలను వికీమీడియా కామన్స్ లో స్వేచ్ఛా లైసెన్సులతో చేర్చారు. ఈ ప్రాజెక్టును కళాశాల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఇతర కార్యక్రమాల్లో భాగంగా చేపట్టారు.
వికీమీడియన్లకు కళాశాలలోని ఆచార్యులు, సిబ్బంది, విద్యార్థులతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. వికీమీడియా ఉద్యమానికి మరింత మానవ వనరులు అందుబాటులోకి వచ్చాయి.

**నెలకు 2100 కోట్ల వరకూ పేజీ వీక్షణలు**

**ప్రతి నెల 90 లక్షల వరకూ దిద్దుబాట్లు**

**285 భాషలలో 2 కోట్ల 50 లక్షలకు మించి వ్యాసాలు**

**వికీమీడియా కామన్సులో 2 కోట్ల 10 లక్షల దస్త్రాలు**

**ఒక్క ఆంగ్ల వికీపీడియాలోనే 45 లక్షలకు మించి వ్యాసాలు**


* మీరు మొత్తం వికీపీడియా సముదాయంతో కలవవచ్చు

* లెక్కించదగ్గ, నివేదించదగ్గ పద్ధతిలో ప్రభావాన్ని మీరు చూపించగలరు

# కాలికట్ మెడికల్ కళాశాల, పాథాలజీ విభాగం– వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్

ప్రదేశం: కాలికట్, కేరళ

సంస్థ తరహా: విద్యాసంస్థ



గ్లాండ్యులర్ క్రమంలో అమరిన ప్రాణాంతక కణితి కణాలు చూపుతున్న తక్కువ శక్తిగల వీక్షణ (100X) - కాలికట్ మెడికల్ కళాశాల పాథాలజీ విభాగం సౌజన్యంతో

## వివరణ

భారతదేశంలో మొట్టమొదటగా కాలికట్ మెడికల్ కళాశాల, పాథాలజీ విభాగంలో వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ స్థానం ఏర్పరిచారు. వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ గా పనిచేస్తున్న డాక్టర్ నేతా హుస్సేన్ కళాశాల వనరులు వికీమీడియాలో అందుబాటులోకి వచ్చేలా కృషిచేస్తున్నారు. ఈ ప్రణాళికలో భాగంగా పాథాలజీ విభాగానికి చెందిన స్పెసిమన్ల ఛాయాచిత్రాలు డిపార్ట్ మెంట్ ద్వారానే వికీమీడియా కామన్స్ లోకి స్వేచ్ఛానకలు హక్కుల్లో చేరుస్తారు. రోగి వివరాలు, పోలికలు గుర్తించేలాంటివి, అప్పటికే ప్రచురించినవి తప్ప మిగిలినవే ఎంచుకుంటారు. నిపుణులు ఆ ఫోటోకు తగిన వివరణను చేర్చి, వర్గీకరిస్తారు. ఆయా చిత్రాలను వికీమీడియా ప్రాజెక్టుల్లో ఉపయోగిస్తారు. పాథాలజీకి సంబంధించిన వ్యాసాలను కూడా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తారు.

వికీపీడియాలో పాథాలజీ అంశాల చర్చ పేజీల ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అరుదైన పాథాలజీ కేసుల గురించి విస్తృతమైన చర్చకు ప్రయత్నిస్తున్నారు. కళాశాలలో స్వేచ్ఛా నకలు హక్కులు, స్వేచ్ఛా విజ్ఞానం వంటివాటికి సంబంధించిన విషయాలలో చైతన్యం పెరిగేందుకు వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ రాయబారిగా కృషిచేస్తున్నారు. ఈ కార్యక్రమం వల్ల కళాశాల వనరులు విస్తృతం అయిన ప్రయోజనాలు సాధిస్తున్నాయి.

## ఫలితాలు, ప్రయోజనాలు

- పాథాలజీ అంశానికి సంబంధించిన విలువైన పలు చిత్రాలు స్వేచ్ఛానకలు హక్కుల్లో వికీమీడియా కామన్స్ లో చేరుతున్నాయి.
- పలు భాషల వికీపీడియాల్లో సంబంధిత వ్యాసాల్లో చిత్రాలు చేరడమే కాక సమాచారం కూడా అభివృద్ధి చేశారు.
- పాథాలజీ విభాగం నిర్వహిస్తున్న లక్షలాది సంఖ్యలోని స్పెసిమన్ల సేకరణ సూత్రప్రాయంగా వికీమీడియా ప్రాజెక్టులకు అందుబాటులోకి వచ్చింది.
- కళాశాల సిబ్బందితో వికీమీడియా సముదాయానికి అనుబంధం బలపడి, వారి ప్రత్యేక నైపుణ్యం వికీపీడియాకు ఉపకరిస్తోంది.
- ప్రసార మాధ్యమాల్లో కార్యక్రమం గురించి విస్తృత ప్రచారం లభించింది.

# పనిచేసే మార్గాలు

## వికీపీడియాతో పనిచేయడం అనువుగా ఉంటుంది

వికీపీడియాతో కలిసి పనిచేయడానికి చాలా మార్గాలు ఉన్నాయి. మేం ఇప్పటికే చిన్నవాటి నుంచి పెద్దవాటి వరకూ మొత్తం అన్ని స్థాయిల సాంస్కృతిక సంస్థలతోనూ భాగస్వామ్యాలు ఏర్పరుచుకున్నాం. మీకు పనిచేసే సరైన భాగస్వామ్యం వెతికిపట్టుకోవడమే ముఖ్యం.వికీపీడియాతో పనిచేసేందుకు అత్యుత్తమమైన మార్గాన్ని మీరు వెతకడంలో సహాయం చేయడమే 'సీఐఎస్ ఎ2కెలో మా పని. మా వద్ద ఉన్న వివిధ ఎంపికలు గురించి మీతో మాట్లాడగలం, విజయవంతమైన భాగస్వామ్యం దేని వల్ల ఏర్పడుతుందన్న విషయంపై మా అనుభవాలు పంచకుంటాం. ఆ విధంగా మీ సంస్థకీ, మీకున్న వనరులకు సరిపోయే పద్ధతిని ఏర్పాటుచేయవచ్చు.

మీరు చేరుకోవాల్సిన నిర్దిష్టమైన లక్ష్యాలు మీకుంటాయని మాకు తెలుసు. అవి అవుట్ రీచ్, బహుళభాషల సమాచారమో, మీ సేకరణను విస్తృతమైన ప్రేక్షకులకు చేర్చడమో, లేదా మీరు డిజిటైజ్ చేసిన చిత్రాలను భద్రపరచడమో ఏదైనా అయివుండొచ్చు.మేము ఎప్పుడూ వికీపీడియా వ్యాసాల విస్తృతిని పెంచి సుసంపన్నం చేయడానికి, వికీమీడియా కామన్స్ లోని వనరుల పరిధిని విస్తరించడానికి చూస్తూంటాం.అందుకు ప్రతిగా మీకు ఉత్సాహంతోనూ, డిజిటల్ విజ్ఞానంతోనూ ఉండే వికీమీడియా స్వచ్ఛంద కార్యకర్తల సముదాయంతో మిమ్మల్ని కలుపుతాం. మీ భాగస్వామ్యంలో వికీమీడియన్-ఇన్-రెసిడెన్స్ కి ఆతిథ్యమిచ్చి పనిచేయడమో, ఎడిట్-అ-థాన్ (వికీమీడియన్లు, నిపుణులు, కార్యకర్తలు కలిసి వికీపీడియాలో వ్యాసాలు మెరుగుపరిచే కార్యక్రమం), ఛాయాచిత్రాలను మెరుగుపరిచే ప్రత్యేక కార్యక్రమం కానీ, చిత్రాల విడుదల కానీ మరేదైన పూర్తిగా విభిన్నమైనది కానీ ఉండవచ్చు.మీకు చేయమంటే, మీ కార్యకర్తలను వికీపీడియా వాడుకరులుగా చేసే శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహిస్తాం. వికీమీడియన్-ఇన్-రెసిడెన్స్ కి ఆతిథ్యమిచ్చి పనిచేయడమో, ఎడిట్-అ-థాన్ (వికీమీడియన్లు, నిపుణులు, కార్యకర్తలు కలిసి వికీపీడియాలో వ్యాసాలు మెరుగుపరిచే కార్యక్రమం), ఛాయాచిత్రాలను మెరుగుపరిచే ఫోటో స్కావెంజర్ హంట్ కానీ, చిత్రాల విడుదల కానీ మరేదైన పూర్తిగా విభిన్నమైనది కానీ ఉండవచ్చు. మీకు చేయమంటే, మీ కార్యకర్తలను వికీపీడియా వాడుకరులుగా చేసే శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహిస్తాం.వికీమీడియన్-ఇన్-రెసిడెన్స్ కి ఆతిథ్యమిచ్చి పనిచేయడమో, ఎడిట్-అ-థాన్ (వికీమీడియన్లు, నిపుణులు, కార్యకర్తలు కలిసి వికీపీడియాలో వ్యాసాలు మెరుగుపరిచే కార్యక్రమం), ఛాయాచిత్రాలను మెరుగుపరిచే ఫోటో స్కావెంజర్ హంట్ కానీ, చిత్రాల విడుదల కానీ మరేదైన పూర్తిగా విభిన్నమైనది కానీ ఉండవచ్చు. మీకు చేయమంటే, మీ కార్యకర్తలను వికీపీడియా వాడుకరులుగా చేసే శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహిస్తాం.

**మీ సంస్థతో ఎలాంటి భాగస్వామ్యం పనిచేస్తుంది అన్న విషయంలో మాట్లాడాలంటే http://cis-india.org/contact-info వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు.**

జానపద లోకాలో కట్టెలు కొడుతున్న వ్యక్తి ఛాయాచిత్రం, ఛాయాచిత్రకారుడు టిటో దత్తా, ఈ సంస్థలో నిర్వహించిన గ్లామ్ సందర్శన సందర్భంగా జానపద సంస్కృతి జీవనానికి సంబంధించిన అనేక ఛాయాచిత్రాలు వికీమీడియా కామన్స్ లో చేరాయి.



# నిర్మల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్

## గోవన్ గ్రామాలు, పట్టణాల వ్యాసాల సృష్టి అభివృద్ధి

ప్రదేశం: పనజి, గోవా

సంస్థ తరహా: విద్యాసంస్థ

## వివరణ:

నిర్మల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, సీఐఎస్ ఎ2కె సంస్థల భాగస్వామ్యం ద్వారా కొంకణి భాషలో అంతర్జాల సమాచారం వృద్ధి చేసేందుకు, గోవన్ గ్రామాలు, పట్టణాల గురించి వికీపీడియాలో వ్యాసాలు పెంపొందించేందుకు సర్టిఫైడ్ వికీపీడియా శిక్షణ నిర్వహించారు.

కళాశాలలోని 100 మంది ఛాత్రోపాధ్యాయుల(బి.ఈడీ విద్యార్థులు)ను వికీపీడియాలో నమోదుచేసుకోవడం, వారిని ఒక జట్టుకు ఇద్దరుగా 50 జట్లుగా ఏర్పరచడం. కొంకణి వికీపీడియాలో ఒక్కో జట్టు ఒక్కో గోవన్ గ్రామ (లేదా పట్టణ) వ్యాసాన్ని తీసుకుని అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యాలు సాధించేలా వికీపీడియా గురించి అవగాహన సదస్సులు, వర్క్ షాప్ వంటివి నిర్వహించాము. విద్యార్థులు వ్యాసాలు అభివృద్ధి చేయడానికి సాంకేతిక సహకారం అందించాము.

సాంకేతిక సహకారం అందించడం, సలహాలు-సూచనలు చేయడం వంటివి విద్యార్థుల అవసరానికి అనుగుణంగా అందించాము. విద్యార్థులు జట్లుగా పనిచేసి కొంకణి వికీపీడియాలో వారు ఎంచుకున్న వ్యాసాలు అభివృద్ధి చేశారు.



ఉత్తర గోవాలోని మాపుసా పట్టణంలో ప్రసిద్ధ శుక్రవారం సంత, ఆరన్ సౌజన్యంతో



భాగస్వామ్యానికి సంబంధించిన ఒప్పంద పత్రాలు సంతకాలు చేస్తున్న కళాశాల మరియు సీఐఎస్ ఎ2కె ప్రతినిధులు, ఛాయాచిత్రం విస్డవివ సౌజన్యంతో

## ఫలితాలు, ప్రయోజనాలు:

- విద్యారంగానికి సంబంధించిన వివిధాంశాలపై అవగాహన ఉన్న వందమంది భావి ఉపాధ్యాయులు వికీమీడియన్లు అయ్యారు.
- జట్లుగా పనిచేయడం ద్వారా వికీ పద్ధతిలో అభివృద్ధి చేయడం గ్రహించి కొంకణి వికీపీడియా అభివృద్ధికి ఉపకరించే వికీమీడియన్లుగా శిక్షణ పొందారు.
- గోవన్ గ్రామాలు, పట్టణాలకు సంబంధించిన అనేక వ్యాసాలు కొంకణి వికీపీడియాలో అభివృద్ధి చెందాయి.
- సంస్థకు చెందిన ఆచార్యులు, ఉపాధ్యాయులు వికీపీడియన్లు అయిన విద్యార్థులకు, తద్వారా వికీపీడియా సముదాయానికి ఉపకరిస్తుంది.
- చేతన స్థితికి వచ్చే దశలో కొంకణి వికీపీడియా అభివృద్ధికి ఈ కృషి ఉపకరించింది.

# వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్

## వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ అంటే ఏమిటి?

అంతర్గత, బహిరంగ కార్యకలాపాల ద్వారా వికీమీడియా ఉద్యమానికీ, సంస్థకీ మధ్య దగ్గరి సంబంధాలు నిర్మించేందుకు ఆ సంస్థలో బాధ్యతలు స్వీకరించిన వికీమీడియా వాడుకరిని వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ అంటారు. వారు వికీమీడియా ప్రాజెక్టుల సమాచారం, నాణ్యత మెరుగుపరిచేందుకు పనిచేయవచ్చు, కానీ దానికన్నా ప్రధానంగా ఆతిథ్యమిచ్చిన సంస్థలో స్వేచ్ఛా విజ్ఞానం విషయంలో రాయబారిగా వ్యవహరిస్తారు. స్వేచ్ఛా విజ్ఞానంపై కృషిని వికీమీడియా ద్వారా ముందుకు తీసుకువెళ్ళదలచిన ఏ సంస్థ అయినా అది వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ కు ఆతిథ్యం ఇవ్వడం ద్వారా చేయవచ్చు.వారి కార్యకలాపాల్లో ఉండేవి:

* వికీమీడియా ప్రాజెక్టుల అభివృద్ధిని అవగాహన చేసుకోవడాన్ని ప్రోత్సహించేందుకు కార్యక్రమాలను అంతర్గతంగానూ, బయటవారికీ నిర్వహించడం.
* సంస్థ డిజిటల్ వనరులు వికీమీడియా కామన్స్ లో పంచుకోవడానికి మార్గాలు అన్వేషించడం.
* సంస్థ సేకరణ, నైపుణ్యాలకు సంబంధించిన అంశాల్లో ప్రాధాన్యత కలిగినవాటిని గురించి వికీపీడియాలో వ్యాసాలు రాయడం, ఉన్న వ్యాసాలు విస్తరించడం వంటివాటి కోసం కార్యక్రమాలు నిర్వహించడం.
* కార్యక్రమాలు, చర్చావేదికలు, కేస్ స్టడీలు, డాక్యుమెంటేషన్ వంటివాటి ద్వారా సిబ్బందితో పనిచేస్తూనే వారికి వికీపీడియా, సంబంధిత ప్రాజెక్టుల్లో పని ఎలా సాగుతుంది, వారు వాటిపై ఎలా కృషిచేయవచ్చు వంటి అంశాలు వివరించడం.
* స్వేచ్ఛా విజ్ఞానాన్ని సమర్థించే ఇతర ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం.

రెసిడెన్సీలు పనిచేసే కాలావధి, పద్ధతి వంటివాటిలో చాలా అనువుగా ఉంటారు, ఇవి జీతభత్యాలు తీసుకునేవిగా కానీ, లేకుండా స్వచ్ఛందంగా చేసేవిగా కానీ ఉంటూంటాయి. జీతభత్యాలిచ్చే ఉద్యోగాల్లో కొన్ని తక్కువ కాలావధి కలవి.  తక్కువ సమయంలోనివైనా భవిష్యత్ అవసరాలకు ఉపకరించేలా వారు పనిచేస్తారు. కొన్ని ఉద్యోగాలు ఆరు నెలలు ఆంతకన్నా ఎక్కువ సమయం ఉండి రెండు వైపుల సంబంధాలు పెంపొందించేలా ఉంటాయి. మరికొన్ని స్వచ్ఛందంగా చేసే పద్ధతిలోనో, ఇంటెర్న్ షిప్ విధానంలోనో ఉంటాయి. మిగిలినవి పార్ట్ టైం లేదా పూర్తి కాలపు పనికి జీతం తీసుకునేవిగా ఉంటూంటాయి. వికీమీడియా ప్రాజెక్టులకు గణనీయమైన లాభం కలుగుతుందన్న నిర్ధారణకు వస్తే సీఐఎస్ ఎ2కె వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ ఉద్యోగాలకు నిధులు మంజూరుచేస్తుంది. గతంలో వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ కార్యక్రమం చేపట్టినప్పుడు సీఐఎస్ ఎ2కె కూడా నిధుల మంజూరు చేసి కార్యక్రమంలో భాగస్వామి అయింది. ఆ కార్యక్రమం ద్వారా వికీమీడియా కామన్స్ లోకి భారీ ఎత్తున విలువైన చిత్రాలు చేరడంతో పాటుగా, సంస్థలో స్వేచ్ఛా విజ్ఞానానికి అనుకూలంగా అంతర్గత విధాన మార్పులు జరిగాయి.వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ మీ సంస్థలో వాడుకరుల(వికీపీడియా రచయితలు)కు, చిత్రాలు చేర్చేవారికి శిక్షణ ఇవ్వడం, కార్యక్రమాలు సమన్వయం చేయడం, వికీపీడియాపై ఆసక్తిని పెంపొందించడం వంటివి చేయొచ్చు ఇంకా మీ సిబ్బందికి వికీపీడియాతో, వికీపీడియా సముదాయంతో మరింత బాగా కలసి పనిచేసేలా దోహదం చేయొచ్చు.భారతదేశంలో కాలికట్ వైద్యకళాశాలలో వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ కార్యక్రమం విజయవంతమైంది. ప్రపంచవ్యాప్తంగా బ్రిటీష్ వస్తు సంగ్రహాలయం (లండన్, యుకె), హౌటన్ గ్రంథాలయం (యుఎస్ఎ), స్విస్ జాతీయ , గ్రంథాలయం కెటలన్ నెట్వర్క్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ (స్పెయిన్), రాయల్ ఒంటారియో వస్తు సంగ్రహాలయ (కెనడా), స్టేట్ లైబ్రరీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్ (ఆస్ట్రేలియా), ఆఫ్రికా సెంటర్ (దక్షిణాఫ్రికా) వంటి సంస్థల్లో కూడా వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ లు ఉన్నారు.

**వికీమీడియన్ ఇన్ రెసిడెన్స్ వల్ల మీ సంస్థకు ఎలా లాభిస్తుందో తెలుసుకోవాలంటే, http://cis-india.org/contact-info వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు.**

# గోవా విశ్వవిద్యాలయం –
# కొంకణీ విశ్వకోశ్ స్వేచ్ఛా నకలు హక్కుల్లోకి పునర్విడుదల, పాఠ్యీకరణ

ప్రదేశం:తలయ్ గోవా, గోవా

సంస్థ తరహా: విద్యాసంస్థ


"కొంకణీ వికీపీడియా భవిష్యత్తు తరాల కోసం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొంకణీ భాషా వ్యవహర్తల కోసం విజ్ఞాన కోశంగా వ్యవహరిస్తుంది. కొంకణి విశ్వకోశ్ చదవాలనిపించినప్పుడు అంతర్జాలంలోకి వెళ్ళి, కొంకణి వికీ ప్రాజెక్టు తెరచి అందుబాటులోకి స్వీకరించి చదవే ఆనందం కోసం ఎదురుచూస్తున్నాను."

- సతీష్ షెత్యే, ఉపాధ్యక్షుడు, గోవా విశ్వవిద్యాలయం

## వివరణ:

కొంకణీ విశ్వకోశ్ అనేది గోవా విశ్వవిద్యాలయం 4 సంపుటాలుగా ప్రచురించిన కొంకణి భాషలోని విజ్ఞాన సర్వస్వం. కొంకణి విశ్వకోశ్ లో గోవా, కొంకణి, గోవన్ సంస్కృతి, జానపద సాహిత్యం, కళలు, చరిత్ర, భౌగోళిక స్థితిగతులు వంటివి సవివరంగానూ, ప్రపంచ సమాచారం క్లుప్తంగానూ ఉంది.కొంకణీ విశ్వకోశ్ ని గోవా విశ్వవిద్యాలయం స్వేచ్ఛానకలు హక్కుల్లో (సిసి బై ఎస్ ఎ 3.0) పునర్విడుదల చేసింది,

కొంకణీ విశ్వకోశ్ గ్రంథాన్ని పీడీఎఫ్ దస్త్రంగా స్కానింగ్ చేసి యూనీకోడ్ లో టైప్ చేసేందుకు స్వచ్ఛంద కార్యకర్తల కోసం పిలుపునిచ్చాము. విశ్వవిద్యాలయంలో ఈ లక్ష్యాల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు, ఆచార్యులు, సిబ్బంది, తదితరులు డిజిటైజ్ చేసేందుకు ముందుకు వచ్చారు. వారికి వికీ మార్కప్ కోడ్, తదితర నైపుణ్యాలు పెంపొందించేలా వర్క్ షాప్ నిర్వహించగా, పని విభజన చేసుకుని ప్రణాళికాబద్ధంగా కృషిచేసి కొంకణీ విశ్వకోశ్ పాఠ్యీకరణ పూర్తిచేశారు.



कोंकणी विश्वकोश

खंड पयलो

•

(अं ते ञ)

मुखेल संपादक
डॉ. मनोहरराय सरदेसाय

कार्यकारी संपादक
डॉ. तानाजी हळर्णकार

गोवा विश्वविद्यालय, ताळगांव - गोंय
१९९१

కొంకణీ విశ్వకోశ్ మొదటి పుట,
గ్రంథకర్తలు మరియు గోవా విశ్వవిద్యాలయంల సౌజన్యం




ధ్యాన్ పీఠ్ యొక్క సరస్వతి చిహ్నం, కొంకణీ విశ్వకోశ్ ద్వారా లభించిన అనేక చిత్రాల్లో ఒకటి, గ్రంథకర్తలు, గోవా విశ్వవిద్యాలయంల సౌజన్యంతో

## ఫలితాలు, ప్రయోజనాలు:

* కొంకణీ విశ్వకోశ్ స్వేచ్ఛానకలు హక్కుల్లో విడుదల చేయడం వల్ల అవసరమైన వారందరూ దాన్ని స్వేచ్ఛగా పంచుకుని, వినియోగించుకునే వీలు.
* 4 సంపుటాల్లో, 3632కు మించి పేజీల్లోని కొంకణీ విశ్వకోశ్ యూనీకోడ్ లో డిజిటైజ్ అయింది.
* 37మంది విద్యార్థులు, ఆచార్యులు, సిబ్బంది తదితరులు ఈ కృషి వల్ల వికీమీడియా ప్రాజెక్టులపై అనుభవం, ఆసక్తి మరింత పెంచుకున్నారు.
* కొంకణీ విశ్వకోశ్ లోని వివిధ అంశాలకు చెందిన వ్యాసాలు కొంకణీ వికీపీడియా అభివృద్ధికీ, అంతర్జాలంలో కొంకణి భాషాభివృద్ధికీ సహాయపడతాయి.
* కార్యక్రమానికి సంబంధించి ప్రసార మాధ్యమాల్లో వార్తా కథనాలు వెలువడ్డాయి.

# పని చేయడం



వికీపీడియా ప్రాజెక్టులకు సంబంధించిన స్టిక్కర్లు, స్టారా స్టీర్చ్ సౌజన్యంతో

## వికీపీడియా, వికీమీడియా కామన్స్, వికీసోర్సులతో కలిసి విజయవంతంగా పనిచేయడానికి మేము మీకు సహకరిస్తాం.

గత భాగస్వామ్యాల్లో నేర్చుకున్న పాఠాలను ఉపయోగించి సీఐఎస్ ఎ2కె, భారతదేశంలోని వికీమీడియా సముదాయం మీరు వికీపీడియాతో కలిసి విజయవంతంగా పనిచేయడానికి సహకరించగలం:

* ఇంటర్ఫేస్ లో దిద్దుబాట్లు చేయడం హెచ్.టి.ఎం.ఎల్.ను పోలివుంటుంది, ఐతే వికీమీడియా ఫౌండేషన్ మరో వాడుకరికి తేలిక ఐన ఎడిటర్ అభివృద్ధి చేస్తోంది. కానీ ఈలోగా సాధారణంగా దిద్దుబాట్లలో పనికివచ్చే చీట్ షీట్ మా వద్ద దొరుకుతుంది, అలానే ఇలాంటి విషయాలను కొత్తవారికి సంతోషంగా నేర్పించే పలువురు అనుభవజ్ఞులైన వాడుకరులు ఉన్నారు

* దుశ్చర్యల నుంచి రక్షించే కంప్యూటర్ ప్రోగ్రాముల దృష్టిలో, ఒకే ఐపీ చిరునామా నుంచి దిద్దుబాట్లు చేసే కొత్త వాడుకరులు నిండిన ఎడిటథాన్ వికీపీడియాను సవరించడంతో వాస్తవాలను మార్చగలం అనుకునే పాఠశాల స్థాయి విద్యార్థులున్న తరగతి గదిలా కనిపించవచ్చు. మా అనుభవజ్ఞులైన శిక్షకులకు దీని వల్ల ఏర్పడే సమస్యలు నివారించడం ఎలాగో తెలుసు.

* సీఐఎస్ ఎ2కెకి అనేక గ్లామ్ కార్యక్రమాలు నిర్వహించిన అనుభవజ్ఞులైన స్వచ్ఛంద కార్యకర్తలు, ఉద్యోగుల జట్టు ఉంది.

* ఔత్సాహికులు, విజ్ఞానవంతులు అయిన వికీపీడియన్లను ఎంపికచేసి వారికి ఇతరులకు ఎలా శిక్షణనివ్వాలో తెలిపే "ట్రైన్ ద ట్రైనర్" కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సీఐఎస్ ఎ2కె ఈ వనరును సాధించింది.

* కార్యక్రమాలకు సహాయపడేందుకు విస్తృతమైన ప్రచురణలు, లాప్ టాప్ లు, ఛాయాచిత్రాలు తీసే పరికరాలు, అంతర్జాలంతో అనుసంధానించే పరికరాలు వంటివి సీఐఎస్ ఎ2కె కలిగివుంది.

సీఐఎస్ ఎ2కె విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాలలో ఏర్పాటుచేసిన శిబిరం, ఛాయాచిత్రం: విస్దవివ



# కళింగ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

## -డాక్టర్ జగన్నాథ్ మొహంతి రచనల పాఠ్యీకరణ

ప్రదేశం: భుబనేశ్వర్, ఒడిశా

సంస్థ తరహా: విద్యాసంస్థ



జగన్నాథ్ మొహంతి రాసిన ఒడియాపుస్తకం మెత్రా చాసి జాతిర ముఖపత్రం

## వివరణ:

సుప్రసిద్ధ ఒడియా రచయిత జగన్నాథ్ మొహంతి రాసిన పుస్తకాలను ఈ కార్యక్రమం ద్వారా డిజిటైజ్ చేశారు. అంతకుముందే సీఐఎస్ ఎ2కె, మాణిక్ బిశ్వంతి స్మృతిన్యాస సంస్థల చొరవతో జగన్నాథ్ మొహంతి రాసిన పలు పుస్తకాలు స్వేచ్ఛానకలు హక్కుల్లో విడుదలయ్యాయి. కళింగ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ తో సీఐఎస్ ఎ2కెకి ఏర్పడ్డ భాగస్వామ్యంలో భాగంగా డాక్టర్ జగన్నాథ్ మొహంతి రచనల పాఠ్యకరణ చేశారు.
ఆ పుస్తకాలను కళింగ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ లోని విద్యార్థులు ఒడియా వికీసోర్సులో డిజిటైజ్ చేశారు.కళింగ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ కి చెందిన 43మంది విద్యార్థులు 9మంది సిబ్బంది మార్గదర్శనంలో డిజిటైజ్ చేసేందుకు తగ్గ శిక్షణ పొందారు. శిక్షణ అనంతరం ఒడియా వికీ సముదాయం, సీఐఎస్ ఎ2కె, కళాశాల సంయుక్తంగా సూచనలు, సహకారం అందిస్తూండగా విద్యార్థులు ఆ పుస్తకాలను పాఠ్యీకరణ చేశారు.
విద్యార్థుల నడుమ పని విభజనతో, ప్రణాళికా బద్ధంగా ఈ పాఠ్యీకరణ కృషి సాగింది.

భువనేశ్వర్ లో జరిగిన ఒడియా కార్యశాల దృశ్యం ఛాయాచిత్రకారుడు: సుభాశిష్ పాణిగ్రాహి



## ఫలితాలు, ప్రయోజనాలు

* ప్రసిద్ధ రచయిత జగన్నాథ్ మొహంతి పుస్తకాలు యూనీకోడ్ రూపంలో ఒడియా వికీసోర్సులో లభిస్తున్నాయి.
* 43 మంది విద్యార్థులు వికీమీడియన్లుగా రూపొందారు.
* పలు ఇతర రచయితల పుస్తకాలు, ఒడియా సాహిత్యంలో ప్రసిద్ధిపొందిన "ఒడియా భాగబత" గ్రంథం మొదలైనవి పాఠ్యీకరణ చేసేందుకు ఈ కార్యక్రమం అనుభవాలు ఉపకరిస్తున్నాయి.
* ఒడియా భాగబత వంటి పుస్తకాల పాఠ్యీకరణ కు వికీమీడియన్లు ముందుకువచ్చేందుకు సహకారి అయింది.
* ఇంక్యుబేటర్(కొత్త వికీలను పరీక్షించే వెబ్సైట్) లో నుంచి స్వంత వెబ్సైట్ తో విడిగా ఏర్పడే స్థాయికి ఎదిగేందుకు తగ్గ కృషికి ఈ కృషి ఉపకరించింది.
* విద్యార్థులకు సహకార కార్యకలాపాలు, పాఠ్యీకరణ వంటివి ఎలా చేయాలో తెలిసింది.

# ఓపెన్ లైసెన్సింగ్

**లైసెన్సింగ్ విషయాల్లో మరింత సమాచారం కొరకు creativecommons.org ను సంప్రదించండి**

## వికీపీడియా సమాచారాన్ని ఎలా లైసెన్స్ చేస్తుంది?

కాపీహక్కుల చట్టం అనుసరించి కాలావధి వల్ల కాపీహక్కులు ముగిసిపోవడమో, కాపీహక్కుల స్వంతదారు దాన్ని సార్వజనీనం చేసేలా విడుదల చేయడమో కారణంగా కొంత సమాచారం సార్వజనీనం పరిధిలో ఉంటాయి. వికీపీడియాలో, వికీమీడియా కామన్స్ లో ఉన్న సార్వజనీనం కానివన్నీ లైసెన్స్ ఒప్పందం పరిధిలో ఉంటాయి. కొన్ని దస్త్రాలు, సమాచారం సిసి0 అన్న ఏ హక్కులూ లేని లైసెన్సు కిందవున్నా, ఎక్కువభాగం క్రియేటివ్ కామన్స్ లైసెన్సు సిసి-బై-ఎస్ఎ పరిధిలోనివి.ఈ క్రియేటివ్ కామన్స్ ఛాయాచిత్రకారుడు లేదా రచయిత యొక్క కొద్ది హక్కులను కాపాడుతుంది. రచయిత లేదా ఛాయాచిత్రకారుడి పేరును పేర్కొనాలని దానిలోని "బై" అన్న టాగ్ అర్థం. ఎస్ఎ అన్నది "షేర్ అలైక్"కి సంక్షిప్తరూపం, అంటే ఈ ఫోటో లేదా సమాచారం కలిగివున్న ఏ కృతి అయినా ఓపెన్ లైసెన్సులోనే ఉండాలని.ఈ లైసెన్స్ ఉపయోగించడం వెనుక చాలా ప్రయోజనాలు ఉన్నాయి. వికీమీడియా కామన్స్ లో భద్రపరిచిన సమాచారాన్ని వినియోగించుకునేందుకు మీరేమీ చెల్లించనక్కరల్లేదు, అలాగే అందుకు మీరెవరి అనుమతీ తీసుకోనక్కర్లేదు.సమాచారం, చిత్రాలు వంటివి వాణిజ్యావసరాలకు ఉపయోగించడాన్ని వికీమీడియా వంటి స్వచ్ఛంద సంస్థ అనుమతించడం, ఎన్‌సి లైసెన్సు(నాన్-కమర్షియల్)లో ఉన్న సమాచారాన్ని అంగీకరించకపోవడం అసాధారణంగా అనిపించవచ్చు. ఇందుకు కారణమేమిటంటే ఏది వాణిజ్యేతర వినియోగం అన్నదాని కన్నా ఏది వాణిజ్యపరమైన వినియోగం అన్నది నిర్ధారించడం కష్టం, తరచుగా ఉల్లంఘనలకు శిక్ష చాలా ఖరీదైనది. సమాచారాన్ని వినియోగించాని ఆశించేవారు నిరుత్సాహపడవచ్చు, చాలాసార్లు ఆ వాణిజ్యావసరాల వినియోగదారులు వికీమీడియా సమాచారాన్ని పంచుకోవడానికి ఇష్టపడే ప్రభుత్వ రంగ సంస్థలు, అంతర్జాల శోధన కంపెనీలు అవుతూంటాయి.

ఎన్‌సి చిత్రాలను ఫేస్ బుక్ మరియు ఇతర సామాజిక మాధ్యమ వేదికల్లో పంచుకోవడాన్ని అనుమతిస్తుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన ఆఫ్లైన్ మెజారిటీ దృష్టిలో ఎన్‌సి అంటే ప్రచురణలకు, ఇతరులకు స్వేచ్ఛగా అందుబాటులో ఉన్నట్టు అర్థం.కంటెంట్ యజమానులు ముందు ఎన్‌సి లైసెన్సులో విడుదల చేసి, తర్వాత వాణిజ్యంగా పరిగణించదగ్గ ప్రతి వినియోగాన్నుంచీ సొమ్ము వసూలుచేసే తరహా వ్యాపారం కూడా ఉంది. వికీమీడియా ప్రాజెక్టులు ఎన్‌సి లైసెన్సులోని సమాచారం, మీడియా వంటివేవీ వాడవు, తద్వారా ఫలానా వినియోగం "వాణిజ్యపరమైనదా" కాదా అన్న చర్చను నివారించారు. ఎన్‌సి లైసెన్సులోని కొన్ని ఛాయాచిత్రాలు వ్యాసాల్లో వినియోగించేప్పుడు, వాటివల్ల కాపీహక్కుదారు ఆదాయం పొందుతున్నాడని తెలిసి ఏర్పడగల సమస్యలను కూడా నివారించారు.ఈ కారణాల వల్ల ఎన్‌సి లైసెన్సులో ఉన్నవి వికీపీడియా, వికీమీడియా కామన్స్ లో పెట్టేందుకు అనుమతించడం లేదు.

900 సంవత్సరాల క్రితం డూమ్స్ డే బుక్ నిర్వాహకులు భవిష్యత్తులో తమ పుస్తకాలు నిలిచేలా కాపాడేందుకు అత్యుత్తమ స్థాయిలో కృషిచేశారు. ఆ పుస్తకాలకు ప్రతులు తయారుచేసి, తాము నిలిచిపోతాయని భావించిన సంస్థల్లో వాటిని పెట్టారు. ఇప్పుడు సమాచారం కాపీ చేయడం తేలికైంది తప్ప మిగిలిన విషయాల్లో ఇన్ని శతాబ్దాల కాలంలో పెద్ద మార్పులేవీ జరగలేదు. మీ సేకరణకు చెందిన భౌతిక వస్తువులను వరదలు, అగ్నిప్రమాదాలు, చెదపురుగులు వంటి వాటి నుంచి ఏమీ కాపాడడంలో సాయపడలేం. మీ సేకరణలోని వస్తువుల ప్రస్తుత స్థితిలోని చిత్రాలను డిజిటల్ గా భద్రపరిచడంలో మేము ఆసక్తికలిగివున్నాం.

## ఓపెన్ లైసెన్సింగ్ ప్రయోజనాలు

* కంటెంట్ అందుబాటుకు అవకాశాలు విస్తరిస్తూ గ్లామ్ (గ్యాలరీలు, గ్రంథాలయాలు, ఆర్కైవులు, వస్తు సంగ్రహాలయాలు)లు విద్యా సంస్థగా చేసే పనిని మెరుగు చేస్తుంది.
* ప్రపంచ జనాభాలో కేవలం 40శాతం మందికి మాత్రమే అంతర్జాలం అందుబాటులో ఉంది, మిగతా 60 శాతం మంది వాణ్యిజ్యాత్మక ప్రసార మాధ్యమాల (ఉదా: వార్తాపత్రికలు, టీవీ, ఫోటోకాపీలు)పై సమాచారం కోసం ఆధారపడుతున్నారు.
* ప్రభుత్వేతర పాఠశాలలు, పాఠశాల అనంతర క్లబ్ లు వంటి లాభాపేక్ష కల సంస్థలు ఉపయోగించుకునేందుకు అనుమతిస్తుంది.
* ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఛాయాచిత్రాలు, సమాచారం పంచునేందుకు అనుమతిస్తుంది.
* భారీ సంఖ్యలోని వికీపీడియా వీక్షకులకు ఛాయాచిత్రాలు, సమాచారం అందుబాటులోకి తెస్తుంది – నాసా వికీమీడియా కామన్స్ లోకి 80,000 ఫోటోలు చేర్చారు, దానివల్ల వారు నెలకు పదికోట్లకు పైగా వీక్షణలు పొందుతున్నారు.
* ఓపెన్ యాక్సెస్ గురించి మక్కువగా భౌతికంగా, వర్చువల్ గానూ పనిచేసే పలువురు కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తుంది.
* పలు భాషల్లోకి సమాచారాన్ని అనువదించేందుకు ప్రోత్సాహకరంగా ఉంటుంది, తద్వారా మీ సమాచారం ఆయా భాషల వ్యవహర్తలకు అందుబాటులోకి వస్తుంది.

# క్రైస్ట్ విశ్వవిద్యాలయం విద్యార్థులకు వికీపీడియాపై శిక్షణ

ప్రదేశం:బెంగళూరు, కర్ణాటక

సంస్థ తరహా: విద్యాసంస్థ



క్రైస్ట్ కళాశాలలో హిందీ ప్రాంగణ రాయబారులతో ముజామిల్, ఛాయాచిత్ర కారులు: హిందుస్తానిలాంగ్వేజ్

## వివరణ:


క్రైస్ట్ విశ్వవిద్యాలయంలో సీఐఎస్ ఎ2కె భాగస్వామ్యంతో నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థులను వికీపీడియన్లుగా మలిచే లక్ష్యంతో సాగాయి.

అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో కొత్తగా చేరిన విద్యార్థుల మీద దృష్టిపెట్టారు. ముందుగా వారు వికీపీడియాలో ఖాతాలు తెరిచారు. హిందీ, కన్నడ, తమిళం, సంస్కృతం, ఉర్దూ భాషలను రెండవ భాషగా స్వీకరించే అవకాశం ఉంది. ఆయా భాషల అధ్యాపకులు కార్యక్రమ నిర్వహణకు సహకరించారు.విద్యార్థులు తమకు నచ్చిన వ్యాసాన్ని ఎంచుకుంటారు, కొత్త వ్యాసాన్ని సృష్టించడం కావచ్చు ఉన్న వ్యాసాన్ని మెరుగుపరచడమూ కావచ్చు. ప్రతివారూ వ్యక్తిగతంగా 500-700 పదాలు, జట్టుగా 1000-1500 పదాలు వికీలో రాయాలి. 2 నెలల పరిధిలో ఇది పూర్తిచేయాలని నియమం పెట్టారు. విద్యార్థులకు అవసరం మేరకు పలు విధాలుగా వికీకి సంబంధించిన సాంకేతికాంశాలు బోధించారు.

## ఫలితాలు, ప్రయోజనాలు

* సంస్థ విద్యార్థులు వికీ మార్కప్ కోడ్, వ్యాసం ప్రారంభించడంలో, అభివృద్ధి చేయడంలో అవగాహన సాధించారు
* పలు భాషల వికీపీడియాల్లో కొత్త వికీపీడియన్లు కృషిచేయడం ప్రారంభించారు.
* వివిధ భారతీయ భాషల వికీపీడియాల్లో కొత్త వ్యాసాలు సృష్టి, ఉన్న వ్యాసాల అభివృద్ధి జరిగింది.
* విద్యార్థులు, ఆచార్యులు, ఉపాధ్యాయులు తదితరులు భారతీయ వికీమీడియా సముదాయంతో, ఛాయాచిత్రకారుడు వంటి వవవ సత్సంబంధాలు

# ప్రయోజనాలు



కాలికట్ మెడికల్ కళాశాల ద్వారా వికీమీడియా కామన్స్ లో చేరిన చిత్రం

## వికీపీడియాతో పనిచేయడం వల్ల మీకు ఏం లభిస్తుంది?

* మీ సేకరణలోని చిత్రాలను అందరికీ అందుబాటులోకి తేవడం ద్వారా మానవాళి మొత్తానికి విద్య అనే కృషికి తోడ్పాటునిస్తారు.

* ప్రజలు మీ సేకరణను ఎంత ఎక్కువ వినియోగించుకుంటే అంతగా దాన్ని అభినందిస్తారు, మీ వద్ద ఇంకేం ఉంది అని తెలుసుకోవాలని కోరుకుంటారని ఆశించవచ్చు.

* డిజిటైజేషన్లో మీ కృషి భవిష్యత్తులో నిలిచేందుకు మేం సహకరిస్తాం. డిజిటైజేషన్ ద్వారా పలు కాపీలు తేలికగా చేసి అవి అందరూ చూడగల, భవిష్యత్తులో నిలిచే చోట పెట్టేందుకు అవకాశం కలుగుతుంది. మీరెన్ని ప్రదేశాల్లో వాటిని పెడితే అవి అంతగా నిలిచిపోయే వీలుంది. వికీమీడియా కామన్స్ లో మీ సాంస్కృతిక సంపద అయిన చిత్రాల కాపీలను వికీమీడియా చాలా సంతోషంగా భద్రపరుస్తుంది.

* సమాచారం గురించిన వివరాల(మెటాడేటా)ను లంకె కలపడం ద్వారానూ, స్వచ్ఛంద కార్యకర్తలు వికీమీడియా కామన్స్ లో మెటాడేటాను అనువదించడం ద్వారానూ వివిధ దేశాల సంస్థల నుంచి వచ్చిన ఒకే విషయానికి చెందిన బహుళ భాషల డేటాసెట్లను సృష్టిస్తారు. వికీమీడియా కామన్స్ అనేది బహుళ భాషల ప్రాజెక్టు, దస్త్రాల పేర్లు ఏ భాషలోనైనా ఉండొచ్చు, వర్గాలు ఆంగ్లంలోనూ, వివరణలు ఎన్ని భాషల్లో అవసరమని ప్రజలు అనుకుంటే అన్ని భాషల్లోనూ ఉండవచ్చు.

* భౌతిక వస్తువులను పునరుద్ధరించాలంటే ఎవరు చేయాలని జాగ్రత్త తీసుకోవాలి. కానీ డిజిటల్ గా పునరుద్ధరణ అనేది క్రౌడ్ సోర్సింగ్ పద్ధతిలో చేయడమే మంచి పద్ధతి, కొత్త పద్ధతులు వచ్చే కొద్దీ ఆ చిత్రం యొక్క అసలు స్థితికి తేలికగా తీసుకువెళ్ళవచ్చు.

* అనేక సంవత్సరాలుగా కోట్లాది రూపాయల ప్రజాధనం డిజిటైజేషన్ పై ఖర్చు అయింది. వీటిలో కొన్నిటి వల్ల ప్రజలకు వారి పక్షాన సేకరించిన కళాకృతులు మరియు ఇతర సాంస్కృతిక నిధులను చేరుకునేందుకు మరిన్ని అవకాశాలు రావాల్సివుంది. మరికొన్నిటి వల్ల సాంస్కృతిక రంగానికి అదనపు ఆదాయ వనరులు ఏర్పడాల్సివుంది. ఆదాయం లక్ష్యం అయినప్పుడు లెక్క చాలా తేలిక-పథకం నిర్వహణ వ్యయం, డిజిటైజేషన్ పై పెట్టుబడి పెట్టిన నిధులు, పన్నులు చెల్లించినవారికి పెట్టుబడిపై ఆమోదయోగ్యమైన రాబడి లభించిందా? పెరుగుతూ పోతున్న ఓపెన్ లైసెన్సింగ్ వైపు మార్పు, ప్రతి ఏడాది కాపీహక్కుల పరిధి వెలుపలకు వస్తున్న పెద్ద పరిమాణంలోని సమాచారం, చిత్రాలు ఈ మోడల్ ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. మీరు ఉచితంతో పోటీపడేప్పుడు, ధర పెట్టి వసూలు చేయడం కష్టం. మీ వద్ద అపూర్వమైన ఉత్పత్తి ఉంటే తప్ప  లైసెన్సింగ్ రాబడులు పడిపోయివుండాలి, లేదా భవిష్యత్తులోనైనా అది జరుగుతుంది. లక్ష్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అయితే లెక్కలు మరింత సంక్లిష్టం. ప్రజలు ఆ చిత్రాలు అందుబాటులో ఉన్నాయా, భవిష్యత్తులోనూ అందుబాటులో ఉంటాయా? మీ లక్ష్యం డిజిటైజేషన్ ద్వారా ఆర్థికంగా రాబడి పొందాలనుకుంటే వికీమీడియా మీకు సహాయపడలేదు కానీ మీ సేకరణ మానవకోటికి అందుబాటులోకి తేవాలన్నదే మీ లక్ష్యమైతే మీకు మేం సహాయపడగలం.

* చాలా వస్తు సంగ్రహాలయాలు తమ సేకరణలోని కొద్ది భాగాన్నే ప్రదర్శించగలవు. డిజిటైజ్ చేయడం ద్వారా మొత్తం సేకరణ అంతటినీ ప్రదర్శించవచ్చు.

భారతదేశంలో ప్రచురణ రంగం పరిస్థితి కారణంగా విషయసామాగ్రిని స్వేచ్ఛా నకలు హక్కుల్లో పునర్విడుదల చేయడం అన్న విషయం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నో విశిష్ట గ్రంథాలు, పరిశోధనాత్మక రచనలు వంటివి పునర్ముద్రణలు పొందకపోవడం, పుస్తకరూపంలో అతికొద్దిమందికి మాత్రమే పాత ప్రతులు దొరుకుతూండడం సర్వసాధారణం. ఈ స్థితిలో పరిశోధన పరంగా విలువ కలిగిన సాహిత్యం స్వేచ్ఛా నకలు హక్కుల్లో వెలువడి, అంతర్జాలంలో అందరికీ యూనీకోడ్ పాఠ్యంగా రూపొందడం వల్ల వాటి ప్రయోజనం సిద్ధిస్తుంది.

ఈ నేపథ్యంలో రచనలు అందుబాటులోకి రావడం విషయంలో ఇటువంటి ఆలోచనలే ఉన్న పలు సంస్థలు, వ్యక్తులకు స్వేచ్ఛా నకలు హక్కుల్లో తమ సాహిత్యాన్ని విడుదల చేసేందుకు సహకరించడం, వాటిని వికీసోర్సులో చేర్చి పాఠ్యీకరించడంలో ప్రణాళిక వేసి అమలుపరచడం వంటివి చేశాము. తెలుగు, కొంకణి, కన్నడ, ఒడియా వంటి అనేక భారతీయభాషల్లో పలువురు రచయితల గ్రంథాల లైసెన్స్ పునర్విడుదల, పాఠ్యీకరణ కార్యక్రమాలు నిర్వహించాం. కొంకణి విశ్వకోశ్, డాక్టర్ జగన్నాథ్ మొహంతి రచనలు, ఇందూ జ్ఞాన వేదిక సాహిత్యం, సయ్యద్ నశీర్ సాహిత్యం వంటివి ఇందుకు ఉదాహరణలు.

# జానపద లోక -గ్లామ్ ఎడిటథాన్

ప్రదేశం: బెంగళూరు, కర్ణాటక

సంస్థ తరహా: జానపద వస్తుసంగ్రహాలయం



జానపదలోకాలో ఓ కళారూపం ప్రదర్శిస్తున్నట్టు తీర్చిదిద్దిన శిల్పం, ఛాయాచిత్రకారుడు: చెరిష్ సంతోష్

## వివరణ:

ట్రైన్ ద ట్రైనర్ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న వికీమీయడిన్లతో జానపద లోకాలో సీఐఎస్ ఎ2కె ఆధ్వర్యంలో గ్లామ్ ఎడిట్-అ-థాన్ జరిగింది. జానపద లోకాలో కన్నడ ప్రాంత సంస్కృతి, సామాన్యుల జీవన విధానం, జానపద కళలు తదితర అంశాలను ప్రతిబింబించే 5వేల కళాఖండాలు ప్రదర్శిస్తుంటారు.
పాల్గొన్నవారు జానపద లోకా సిబ్బందిని ఇంటర్వ్యూ చేశారు. ప్రదర్శించిన వస్తువుల వివరాలను సభ్యులు సేకరించారు. అక్కడ పలు కళాఖండాల ఛాయాచిత్రాలు తీసి వాటిని తర్వాత వికీమీడియా కామన్స్ లో స్వేచ్ఛా నకలు హక్కుల లైసెన్సుల్లో విడుదల చేశారు. గ్లామ్ ఎడిటథాన్ కు అవసరమైన సామాగ్రి సేకరించారు.
తర్వాత జరిగిన గ్లామ్ ఎడిటథాన్ లో ఆ సమాచారం, ఫోటోలు ఉపయోగించి పలు భారతీయ భాషల వికీపీడియాల్లో జానపద లోకాకు సంబంధించిన వ్యాసాలు అభివృద్ధి చేశారు.



కళారూపాన్ని ప్రదర్శిస్తున్నట్టు తయారుచేసిన శిల్పాలు, జానపదలోకా, ఛాయాచిత్ర కారుడు :చెరిష్ సంతోష్

## ఫలితాలు, ప్రయోజనాలు

* జానపద లోకాలోని పలు అంశాలపై 118 ఛాయాచిత్రాలు స్వేచ్ఛా నకలు హక్కుల్లో వికీమీడియా కామన్స్ ద్వారా విడుదలయ్యాయి.
* జానపద లోకాలోని అంశాలపై పలు భారతీయ భాషల వికీపీడియాల్లో సమాచారం మెరుగుపడింది.
* వికీపీడియాలో సంగ్రహాలయానికి సంబంధించిన పరిశోధక సమాచారం విషయంలో సంగ్రహాలయం యొక్క ప్రత్యేక నైపుణ్యం, లోతైన మూలాలు, లంకెలు ఉపకరించాయి.
* జానపద లోకా వస్తు సంగ్రహాలయానికి అంతర్జాలంలో అందుబాటు అవకాశాలు పెరిగాయి.

# వికీపీడియాలో మీ సంస్థ

**మీరు ఏ అంశమైనా అడగదలిచినా, ఏమైనా ప్రశ్నలు ఉన్నా http://cis-india.org/contact-info వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు.**

## మీ సంస్థ గురించి, సేకరణ గురించి వ్యాసాలు

వికీపీడియా నిష్పాక్షికమైన, మూడవ దశ సమాచారం. దానిలోకి వికీమీడియా సముదాయం అనే నిబద్ధులైన స్వచ్ఛంద కార్యకర్తలు దాంట్లో రాసి, సవరించి, దస్త్రాలు చేరుస్తూంటారు.సంస్థలు తమ గురించి తాము రాసుకోవడానికి అనుమతి లేదు. మీ సంస్థ గురించి తప్పు సమాచారం ఏదైనా మీకు కనిపిస్తే, వ్యాసపు చర్చ పేజీ వినియోగించుకుని ఆ పేజీని గమనిస్తూండే వికీమీడియా వాడుకరులకు ఈ విషయం తెలియజేస్తూ నోట్ రాయవచ్చు. వీలుంటే ఓ మూలాన్ని ఇస్తే ఇంకా మంచిది, అది ఆఫ్లైన్ మూలం అయినా ఫర్వాలేదు.

వివాదాస్పదం కాని సాధారణమైన దిద్దుబాట్ల విషయంలో మూలం మీ వెబ్సైట్లో ఉన్న బ్లాగ్ లంకె కూడా కావచ్చు. వికీపీడియాలో వాడుకరి మార్చాలంటే ముందు ఇతర మూలంలో సవరణ లేదా దిద్దుబాటు జరగాల్సివుంటుంది, ఎందుకంటే వికీపీడియా మూడవ దశ మూలం మాత్రమే, ఆ తరహా రచనలకు వేరే మూలాలు సమర్థిస్తూండాలి.వికీమీడియా సముదాయంతో సన్నిహితం అయ్యేందుకు మీ సంస్థలో ఎడిటథాన్ కో, మరేదో వికీపీడియా కార్యక్రమానికో ఆతిథ్యమివ్వడం ఉత్తమ మార్గం. అది మరింత ముందుకువెళ్ళి మీరు ఓ వికీపీడియన్ ఇన్ రెసిడెన్స్ కు స్థానం కల్పించడం కూడా జరగవచ్చు (మరిన్ని వివరాలకు 6 పేజీ చూడండి). అది మీకు వికీమీడియా సముదాయంతో నేరుగా సాన్నిహిత్యం కలిగివుండడం ద్వారా, వారికి మీ సేకరణ, నిపుణులు ప్రత్యక్షంగా అందుబాటులోకి రావడం ద్వారా ప్రయోజనం కలుగుతుంది.



అన్నమయ్య గ్రంథాలయం (గుంటూరు) నెలకొన్న ధార్మిక విజ్ఞాన ప్రాంగణపు తోరణం, ఛాయాచిత్రకారిణి: బి.ప్రవల్లిక

**వికీపీడియన్లు, మేము కార్యక్రమాలు నిర్వహించుకున్నాకా అన్నమయ్య గ్రంథాలయం గురించివున్న మూలాలు, ఆధారాలతో ఒక వికీపీడియా స్వచ్ఛంద కార్యకర్త వికీలో వ్యాసం ప్రారంభించారు. ఆ తర్వాత సముదాయం ఆసక్తిగా ఆ వ్యాసాన్ని అభివృద్ధి చేయడం, వీక్షిస్తూండడం ప్రారంభించింది. ప్రస్తుతం అన్నమయ్య గ్రంథాలయం గురించి వికీపీడియాలో చక్కని వ్యాసం రూపొందుతోంది. ఇలా వికీపీడియన్ల దృష్టిలో పడ్డాకా వ్యాసాలు మొలకెత్తి, విస్తరించి, మంచి సమాచార ఆకరాలుగా రూపొందడం అనేది సర్వసాధారణం.**

**ఇలా రాసే వికీపీడియన్లు తాము వ్యాసం రాసే సంస్థకు చెందినవారు కాదు కాబట్టి ఆసక్తుల ఘర్షణ వంటి సమస్యలు తలెత్తవు. అలానే నిష్పాక్షిక ధోరణితో, మూలాలను పేర్కొంటూ వ్యాసం రాయడం వల్ల వ్యాసం విలువ పెరుగుతుంది.**

# ఇందూ జ్ఞాన వేదిక
# - స్వేచ్ఛా నకలు హక్కుల్లోకి పునర్విడుదల, పాఠ్యీకరణ

ప్రదేశం: తెలంగాణ

సంస్థ తరహా: ఆధ్యాత్మిక సంస్థ



స్వేచ్ఛా లైసెన్సుల గురించి వివరిస్తున్న వికీమీడియన్ వీవెన్, ఛాయాచిత్రకారుడు: ప్రణయ్ రాజ్

## వివరణ:

ఆధ్యాత్మిక గురువు, ఇందూ జ్ఞాన వేదిక స్థాపకులు ప్రబోధానంద యోగీశ్వరులు రాసిన 10 పుస్తకాలను స్వేచ్ఛా నకలు హక్కుల్లోకి పునర్విడుదల చేశారు. భాగ్యనగరంలోని గోల్డెన్ థ్రెషోల్డ్ వద్ద జరిగిన కార్యక్రమంలో పునర్విడుదల పత్రాలపై ఆయన సంతకం చేశారు. స్వేచ్ఛా నకలు హక్కుల్లో విడుదల చేసిన పది పుస్తకాల కాపీలను లాంఛనంగా తెలుగు వికీపీడియన్లకు అందజేశారు.

సీఐఎస్ ఎ2కె నిర్వహణలో వికీపీడియన్ల సహకారంతో ఇందూ జ్ఞాన వేదిక సభ్యులను వికీపీడియన్లుగా మలిచేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆ సభ్యుల కోసం వికీసోర్సులో పుస్తకాలు చేర్చడం, పాఠ్యీకరించడం వంటి విషయాల మీద కూడా శిక్షణ ఇచ్చారు. స్వేచ్ఛా నకలు హక్కులు, వాటి లైసెన్సింగ్ విధానాలపై అవగాహన సదస్సు .జరిగింది.

ఈ కార్యక్రమం అనంతర కాలంలో స్వేచ్ఛా నకలు హక్కుల్లోకి విడుదలైన పుస్తకాల్లో కొన్నిటిని తెలుగు వికీసోర్సులోకి జ్ఞాన వేదిక సభ్యులు వికీపీడియన్లు, సీఐఎస్ ఎ2కె సిబ్బంది సహకారంతో చేర్చారు. వాటిలో కొన్ని పుస్తకాలు తెలుగు యూనీకోడ్ లో డిజిటైజ్ చేశారు.

## ఫలితాలు, ప్రయోజనాలు

* పది పుస్తకాలు స్వేచ్ఛా నకలు హక్కుల్లో పునర్విడుదల పొందాయి.
* ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు కొందరు తెలుగు వికీపీడియాలో ఖాతా తెరిచి తెలుగు వికీపీడియన్లు అయ్యారు.
* స్వేచ్ఛా నకలు హక్కుల్లో విడుదల అయిన పుస్తకాల్లో ఆరు పుస్తకాలను తెలుగు వికీసోర్సులో చేరాయి.
* తెలుగు వికీసోర్సులో చేర్చిన వాటిలో మూడింటి పాఠ్యీకరణ జరిగింది.
* స్వేచ్ఛా నకలు హక్కులు, కాపీహక్కుల అంశాల మీద తెలుగు వికీపీడియన్లకు, ఇందూ జ్ఞాన సభ్యులు, ఇతర ఔత్సాహికులకు అవగాహన ఏర్పడింది.
* ఇందూ జ్ఞాన సభ్యులను వికీపీడియన్లుగా మలిచేందుకు ఆరు శిక్షణ కార్యక్రమాలు జరిగాయి.

»



కాపీహక్కుల గురించి ఇందూ విజ్ఞాన వేదిక సభ్యురాలు సందేహం అడుగుతున్న దృశ్యం, ఛాయాచిత్రకారుడు: ప్రణయ్ రాజ్

»

# భవిష్యత్తు




విక్టర్ గ్రిగస్ తీసిన ఛాయాచిత్రం

## వికీపీడియాలో తర్వాత ఏం జరుగుతుంది?

వికీపీడియాకు తర్వాత ఏం చేయాలి?వికీపీడియా నిరంతరం పరిణామం చెందుతూ, మెరుగుపడుతూ ఉంటుంది. వికీమీడియా సంస్థలు ఎప్పుడూ నిలువ నీరులా నిలిచిపోవు, అవి క్రియాశీలకమూ, అభివృద్ధి చెందుతున్నవి అయిన అంతర్జాతీయ సంస్థలు. ఐతే భవిష్యత్తు పోకడలు ఏంటి?

* పెద్ద సంఖ్యలోని వికీపీడియా వ్యాసాలు సంబంధిత చిత్రాలు కలిగివున్నాయి. చాలావరకూ చిత్రాలను అందజేసిన గ్యాలరీలు, గ్రంథాలయాలు, ఆర్కైవులు, వస్తుసంగ్రహాలయాలకు కృతజ్ఞులం.

* కొద్దిశాతం వ్యాసాల్లో మల్టీమీడియా దస్త్రాలు ఉండగా, భవిష్యత్తులో ఈ సంఖ్య నాటకీయంగా అనూహ్యస్థాయిలో పెరిగాలని మేం ఆశిస్తున్నాం.

* వికీపీడియా ఖచ్చితత్వం, నిర్ధారింపదగివుండడం వంటివాటి పరంగా ఎల్లప్పుడూ అభివృద్ధి చెందుతోంది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు సాంస్కృతిక సంస్థలతో ఏర్పడిన భాగస్వామ్యాలు పాక్షికంగా ఇందుకు కారణం.

* గ్యాలరీలు, గ్రంథాలయాలు, ఆర్కైవులు, వస్తుసంగ్రహాలయాలు ఇతర సంస్థలతో వికీపీడియా ద్వారా మెటాడేటాను పంచుకుంటున్నాయి. తద్వారా వారి సమాచారానికి బహుభాషా వెర్షన్లు సృష్టించుకుంటున్నారు.

* వికీమీడియా కామన్స్ లో ప్రస్తుతం చిత్రాలు ఉన్నాయి, భవిష్యత్తులో ఒకే అంశానికి చెందిన వేర్వేరు చిత్రాలు కలిపి 3డి రూపాలు, ఇతర విజువల్స్ తయారుచేసేందుకు టూల్స్ రూపొందించగలమని ఆశిస్తున్నాం. ఉదాహరణకు ప్రకృతి దృశ్యాలకు, వన్యప్రాణుల జీవనం వంటివాటి కాలాగుణమైన, దీర్ఘకాలికమైన మార్పులను చూపించవచ్చు.


* ఆంగ్లేతర భాషల్లో వికీప్రాజెక్టుల అభివృద్ధి వేగంగా మెరుగుపడుతోంది, కానీ ఈ రంగంలో జరగాల్సిన పని మరెంతో ఉంది.

యు.ఎస్. జాతీయ ఆర్కైవు తన కృతి అయిన ప్రతిదాన్నీ స్వేచ్ఛా లైసెన్సుల కింద విడుదల చేసే విధానం కలిగివుంది, ఇతరులు కూడా ఆ ఉదాహరణను అనుసరిస్తారని మేం ఆశిస్తున్నాం.

# ఆంధ్రా లయోలా కళాశాల -వికీసోర్సు పాఠ్యీకరణ కార్యక్రమం

ప్రదేశం: విజయవాడ

సంస్థ తరహా: విద్యాసంస్థ



ప్రముఖ సంస్కర్త, కవి, రచయిత, సాహిత్యవేత్త కందుకూరి వీరేశలింగం పంతులు.

## వివరణ

ఆంధ్రా లయోలా కళాశాల సహకారంతో తెలుగు వికీసోర్సులో "కందుకూరి వీరేశలింగం కృత గ్రంథములు" మొత్తాన్ని యూనీకోడ్ లో డిజిటైజ్ చేసే ప్రాజెక్టు జరిగింది. కందుకూరి వీరేశలింగం 19వ శతాబ్దిలో తెలుగునాట పేరొందిన సంస్కర్త, రచయిత. ఆయన సంఘ సంస్కార దృష్టితో పలు ప్రహసనాలు, ఆత్మకథ, నవల, అనువాదాలు, నాటకాలు వంటి అనేక రచనలు చేశారు.

ఆంధ్ర లయోలా కళాశాలతో జరిగిన సంస్థాగత ఒప్పందంలో భాగంగా కళాశాల తెలుగు విద్యార్థులతో వీరేశలింగం గ్రంథాలు డిజిటైజ్ చేసే ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. విద్యార్థులకు, ఆచార్యులకు, ఉపాధ్యాయులకు వివిధ వికీ మార్కప్ కోడ్ పై అవగాహన కల్పించి, వికీ ప్రాజెక్టుల్లో పనిచేయడంపై శిక్షణ నిచ్చారు. సీఐఎస్ ఎ2కె ఉద్యోగి, ఆచార్యులు విద్యార్థులు చేస్తున్న కృషిని పర్యవేక్షించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రణాళికాబద్ధంగా పనివిభజనతో విద్యార్థులు కృషిచేశారు. ఆంధ్ర లయోలా కళాశాలతో కలసి సీఐఎస్ ఎ2కె, తెలుగు వికీ సముదాయం చేసిన కృషిలో వీరేశలింగం కృత రచనలు పుస్తకాన్ని పాఠ్యీకరించడం ఒకటి.దీనితో పాటుగా ఇతర కార్యక్రమాలు వేగంగా సాగేందుకు, సఫలమయ్యేదుకు శీతాకాలపు కార్యశాల శిబిరం నిర్వహించారు.




వికీపీడియా కార్యశాల శిబిరం సందర్భంగా ఉపాధ్యాయులు, సీఐఎస్ ఉద్యోగి సహా పాల్గొన్న తెలుగు విభాగ విద్యార్థులు, ఛాయాచిత్రం సౌజన్యం రహ్మానుద్దీన్

## ఫలితాలు, ప్రయోజనాలు

* వీరేశలింగం రచనల్లో భాగమైన దాదాపు 900 పేజీల సాహిత్యం తెలుగు వికీసోర్సులో తెలుగు యూనీకోడ్ పాఠ్యంగా డిజిటైజ్ చేశారు.
* తెలుగు సామాజిక చరిత్రలో ప్రముఖ స్థానం వహించిన కందుకూరి వీరేశలింగం రచనల విషయంలో పరిశోధకులకు ఉండే ఆసక్తి కారణంగా వికీసోర్సుకు వీక్షణలు అభివృద్ధి చెందుతాయి.
* ప్రాజెక్టులో పనిచేసిన 20మంది విద్యార్థులకు వికీ మార్కప్ కోడ్ పై పట్టు సాధించారు. వికీమీడియా ప్రాజెక్టుల్లో కృషిచేసేందుకు ఉపకరిస్తుంది.
* తెలుగు, ఆంగ్ల దినపత్రిల్లో, ప్రసారమాధ్యమాల్లో కార్యక్రమానికి ప్రాచుర్యం లభించింది.

# తరచుగా అడిగే ప్రశ్నలు

## సంస్థలు తరచు మమ్మల్ని అడిగే ప్రశ్నలు ఇక్కడ:

**ప్ర: వికీపీడియా కాపీహక్కుల విషయంలో ఎలా వ్యవహరిస్తుంది?**

జ: వికీమీడియా ప్రాజెక్టుల్లో సమాచారం, మీడియాల్లో కొంతభాగాన్ని సార్వజనీనం లేదా సిసి0గా లైసెన్స్ చేస్తూంటారు, కానీ ఇందులోని విస్తారమైన భాగం క్రియేటివ్ కామన్స్ సిసి-బై-ఎస్ఎ కింద లభిస్తూంటుంది. ఎన్‌సి లైసెన్సు ఉపయోగించరు. కాపీహక్కుల గురించిన మరింత సమాచారం కోసం ఈ చిరుపొత్తంలో 10వ పేజీ చూడండి లేదా క్రియేటివ్ కామన్స్ ను కానీ, https://commons.wikimedia.org/wiki/Commons:Licensing కానీ సందర్శించండి.

**ప్ర: మేము ఒక ఎడిటథాన్ కి ఆతిథ్యమివ్వాలని అనుకుంటున్నాం కానీ మాకు వైఫై లేదా అదనపు కంప్యూటర్లు లేవు.**

జ: సీఐఎస్ ఎ2కె వైఫై హాట్ స్పాట్, లాప్ టాప్ వంటివి పరిమితంగా అందించగలదు. కార్యక్రమంలో పాల్గొనే వికీమీడియన్లు కూడా లాప్ టాప్ తీసుకురావచ్చు. కనుక కార్యక్రమం నిర్వహించవచ్చు.

**ప్ర: వికీపీడియలో సమాచారం దుశ్చర్యలకు గురి కాగలదని మేం విన్నాం మీరు వాటిని ఎలా అడ్డుకుంటారు?**

జ: పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద కార్యకర్తలతో కల వికీమీడియా సముదాయాన్ని వికీమీడియా ఈ విషయంలో నమ్ముతుంది. వారు జరిగే దిద్దుబాట్లను తనిఖీ చేస్తూంటారు. చాలావరకూ దుశ్చర్యలను వికీమీడియన్లు నిమిషాల వ్యవధిలో తిరస్కరిస్తూంటారు. కానీ చాలావరకూ దుశ్చర్యలు చాలా తేలికగా అంచనా వేయదగ్గవని తెలియడంతో ఇప్పుడు దుశ్చర్యలు నిలువరించేందుకు కంప్యూటర్ ప్రోగ్రాంలు ఉన్నాయి. ఇప్పుడు దుశ్చర్యలు క్షణాల్లో, అవి చేతనం అయ్యేలోపుగానే తిరస్కారం పొందుతున్నాయి.

**ప్ర: వికీపీడియాలో మా సంస్థ గురించి తప్పు సమాచారం ఉంది. నేను దాన్నెలా సరిజేయగలను?**

జ: వికీపీడియా నిష్పాక్షికమైన వనరు, కనుక సంస్థలు తమ గురించి ఉన్న వ్యాసాలను తాము సవరించుకోవడానికి అనుమతించడం లేదు. కానీ ప్రతి వ్యాసానికి ఓ చర్చ పేజీ ఉంటుంది, అక్కడ సరైన సమాచారం ఉన్న విశ్వసించదగ్గ మూలాన్ని ఇస్తూ ఒక వ్యాఖ్య చేర్చండి, అప్పుడు చాలా త్వరలోనే ఒక వికీమీడియన్ సమస్యను పరిష్కరిస్తారు.

**ప్ర: వికీపీడియాలో మరేదో తప్పుగా ఉండడమో, అవసరమైనది లేకపోవడమో గమనించాను. దాన్నెలా సరిజేయగలను?**

జ: "సవరించు" అన్నదానిపై నొక్కి వ్యాసంలో మార్చండి. మీరు చేర్చిన లేదా మార్చిన వాస్తవానికి సమర్థనగా మూలాన్ని చేర్చడం మర్చిపోకండి.

**ప్ర: వికీపీడియాలో కాకుండా అంతర్జాలంలో ఏదో తప్పుగా ఉంది. నేను దాన్నెలా సరిజేయగలను?**

జ: వికీపీడియా అనేది మూడవ దశ మూలం, కనుక వికీపీడియాను మార్చడానికి ముందు ప్రాథమిక లేదా ద్వితీయ మూలాలను మార్చాల్సివుంటుంది. మూలాలను చేర్చడానికి అవి అంతర్జాలంలోనే ఉండాల్సిన అవసరం లేదు. మీరేదైనా కొత్త విషయాన్ని కనుగొనడం కానీ, పరిశోధించడం కానీ చేస్తే ముందు వేరెక్కడైనా ప్రచురించండి, ఆపైన వికీపీడియాలో సవరణ చేయవచ్చు. ఒక విషయంలో వేరే తేదీ వేయడం వంటి వివాదాస్పదం కాని అంశాల విషయాలైతే మీ స్వంత సంస్థ వెబ్సైట్లో ఓ బ్లాగ్ కోట్ చేయడమంత సులభం.

**ప్ర: మేము మా సేకరణలోని కొన్ని మాత్రమే అందుబాటులోకి తేగలం. మేం అది చేయొచ్చా?**

జ: ఓపెన్ గా ఏది విడుదల చేయగలం అన్న విషయం నిర్ణయించుకోవడానికి ముందు అనేక సంస్థలు తమవద్ద ఉన్న చిత్రాల సేకరణను పరీక్షించుకోవాలన్న విషయం మాకు తెలుసు. సంస్థలు సమాచారం, మీడియా విడతల వారీగా విడుదల చేయడంలో మాకేమీ సమస్యలేదు, అనేక కారణాల వల్ల చిత్రాలు, సమాచారం సంస్థలు తమవద్ద ఉంచుకోవలసి వస్తుందనీ మాకు తెలుసు. వాటిలో కొన్ని:

1. కొన్ని కాపీహక్కుల పరిధిలో ఉంటాయి, మీ సంస్థ వాటిని కలిగి ఉండడానికి, ప్రదర్శించడానికి వీలున్నా ఆ చిత్రాలను విడుదల చేయడానికి లైసెన్స్ కలిగివుండకపోవచ్చు.
2. కొన్నిటిని వేరెక్కడ నుంచో తెచ్చుకుని వుండొచ్చు, మీకు వాటి కాపీహక్కుల స్థితి గురించే తెలియకపోవచ్చు (ఇంకా కాపీహక్కుల పరిధిలో ఉండివుండొచ్చు అనుకున్న సమాచారం, చిత్రాలు వంటివాటిలో వికీపీడియా చాలా జాగ్రత్తగా ఉంటుంది).
3. కొన్ని అంశాలు, ప్రత్యేకించి మానవశాస్త్రపు అంశాలు సాంస్కృతిక ఆందోళనల కారణంగా ప్రపంచవ్యాప్త ప్రచురణలకు అనువైనవి కాకపోవచ్చు.
4. వ్యక్తి హక్కులకు సంబంధించిన అంశాల కారణంగా కొన్నిటిని, మరీ ముఖ్యంగా జీవించివున్న వ్యక్తులు, లేదా ఇటీవలి వరకూ జీవించిన ప్రపంచవ్యాప్త ప్రచురణకు అనర్హమైనవి కావచ్చు.

**ప్ర: మేము ఇంతవరకూ వికీపీడియాతో కలిసి పనిచేయలేదు. ఇప్పుడు ఇందులో మేం అడుగుపెట్టవచ్చా?**

జ: తప్పకుండా మీరు చెయ్యొచ్చు. వికీపీడియా స్వచ్ఛంద కార్యకర్తల సముదాయంతో కలిసి పనిచేయడం వల్ల మీ సంస్థకు ఎలా లాభిస్తుందో మీతో మాట్లాడతాం. http://cis-india.org/contact-info వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు. కలసి ఎలా పనిచేయవచ్చు అన్న విషయం ఆలోచించి చూద్దాం.

**ప్ర: ప్రత్యేకమైన సేకరణ కలిగివున్న చిన్న సంస్థ మాది. ఐనా మేం వికీపీడియాతో కలిసి పనిచేయవచ్చా?**

జ: చిన్నదైనా, పెద్దదైనా ఎలాంటి సాంస్కృతిక సంస్థ అయినా మేం ఆహ్వానిస్తున్నాం. మరీ ముఖ్యంగా మీకు చిత్రాలు అందుబాటులో ఉండి, వికీమీడియా కామన్స్ లో అవి లేకపోయివుంటే.

**ప్ర: మేం వికీపీడియాతో కలిసి పనిచేస్తే మా కార్యకర్తలంతా వికీపీడియా వాడుకరులు కావాల్సి ఉంటుందా?**

జ: కాదు, ఖచ్చితంగా కాదు. మేం పనిచేసే వాటిలో చాలావరకూ సంస్థల నిపుణులు, ఆచార్యులు, మా వికీమీడియన్లతో పనిచేస్తారు. మీ కార్యకర్తలు ఎవరైనా వికీపీడియాలో రాయడం ఎలాగో నేర్చుకోదలిస్తే ఎంతో సంతోషం, వారికోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించడానికి మేం సహాయం చేయగలం

జానపద కళారూపం నమూనా, జానపద లోకా సౌజన్యంతో చెరిష్ సంతోష్ తీసిన ఛాయాచిత్రం



**మీకు ప్రశ్నలు ఉన్నా, లేక వికీపీడియాతో కలిసి పనిచేసే విషయం మాట్లాడాలనుకున్నా http://cis-india.org/contact-info వద్ద మమ్మల్ని సంప్రదించవచ్చు.**

# కాకరపర్తి భావనారాయణ కళాశాల -క్యూఆర్ కోడ్ ప్రాజెక్టు

**ప్రదేశం: విజయవాడ**
**సంస్థ తరహా: విద్యాసంస్థ**

## వివరణ

కాకరపర్తి భావనారాయణ (కె.బి.ఎన్.) కళాశాలలో తెలుగు వికీపీడియా దశాబ్ది మహోత్సవాలు నిర్వహించినప్పుడు వరుస కార్యక్రమాల్లో భాగంగా క్యూఆర్ కోడ్ ప్రాజెక్టు చేపట్టారు. యాంత్రికంగా చదవగలిగి, తద్వారా నేరుగా ఆయా వెబ్ పేజీలు తెరుచుకునేందుకు ఉపకరించే సంకేతం — క్యూఆర్ కోడ్. దీని విశిష్టత తెలిసేలా క్యూఆర్ కోడ్ ప్రాజెక్టు రూపొందింది.
కె.బి.ఎన్.కళాశాలలో వికీపీడియన్లు, సీఐఎస్ ఎ2కె ఉద్యోగి విద్యార్థులకు వ్యాసాలు రాయడంపై శిక్షణను ఇచ్చారు. ప్రణాళిక ప్రకారం విద్యార్థులతో గణపతి పూజలో ఉపయోగించే 21 రకాల పత్రుల(పత్రాలు) గురించి వ్యాసాలు రాశారు. దాంతో పాటుగా తెలుగు వికీపీడియాలో కె.బి.ఆర్.కళాశాల గురించి ఉన్న సమాచారాన్ని అభివృద్ధి చేశారు.
ఆయా తెలుగు వికీపీడియా వ్యాసాల క్యూఆర్ కోడ్ లను, ఆ వ్యాసం గురించిన అతి క్లుప్త వివరాలను విడివిడిగా ముద్రించారు. దాన్ని కళాశాలలోని వేర్వేరు ప్రదేశాల్లో నిలబెట్టారు. ప్రాంగణం మొదట్లో కళాశాల క్లుప్త వివరాలు, కళాశాల గురించిన వికీ వ్యాసం యొక్క క్యూఆర్ కోడ్ లోగో వద్ద ప్రత్యేకంగా నిలిపారు. వీటన్నిటినీ విద్యార్థులు, ఆచార్యులు, కళాశాల సిబ్బంది సమక్షంలో ఆవిష్కరించి క్యూఆర్ కోడ్ విశిష్టత వివరించారు.



కెబిఆర్ కళాశాల, ఛాయాచిత్రకారుడు వీవెన్

## ఫలితాలు, ప్రయోజనాలు

* కళాశాల ప్రాంగణంలో క్యూఆర్ కోడ్ లు విద్యార్థులను, ఇతర వీక్షకులను ఆకర్షించి తెలుగు వికీపీడియా గురించి ఆసక్తి కలిగిస్తున్నాయి.
* క్యూఆర్ కోడ్ గురించి కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల్లో అవగాహన కల్పించింది.
* పలువురు విద్యార్థులు తెలుగు వికీపీడియా శిక్షణ తీసుకుని వికీపీడియన్లు అయ్యారు.
* తెలుగు వికీపీడియాలో 21 కొత్త వ్యాసాలు రూపొందాయి, మరికొన్ని వ్యాసాలు అభివృద్ధి చెందాయి.
* ప్రసార మాధ్యమాల్లో, సామాజిక మాధ్యమాల్లో కార్యక్రమం గురించి విస్తృత ప్రచారం లభించింది.




కే.బి.ఎన్ కళాశాల వద్ద తెలుగు వికీపీడియన్ల ద్వారా క్యూ.ఆర్ కోడ్ ప్రారంభోత్సవం - చిత్రం ఎక్కించినవారు -విశ్వనాధ్.బి.కె.

# సీఐఎస్ ఎ2కె

## సీఐఎస్ ఎ2కె గురించి

వికీమీడియా ప్రాజెక్టులు ప్రత్యేకమైనవి: వాటిని వేలాదిమంది స్వచ్ఛంద కార్యకర్తలు రాసి, మార్పులు చేస్తూంటారు. ఈ ప్రాజెక్టులను స్వచ్ఛంద విరాళాల మద్దతుతో వికీమీడియా ఫౌండేషన్ ద్వారా కూడా నిర్వహిస్తూంటారు.

భారతీయ భాషల్లో, దక్షిణాసియాలో స్వేచ్ఛా విజ్ఞాన ఉద్యమం అభివృద్ధి చెందడానికి ఉత్ప్రేరణ చెందేలా చేయడం సీఐఎస్ ఎ2కె లక్ష్యం. భారతీయ వికీమీడియా సముదాయాలకు వీలైనన్ని విధాలా సేవ, మద్దతు అందించడం, సంస్థాగత భాగస్వామ్యాలు నిర్మించడం, స్వేచ్ఛా లైసెన్సుల కిందికి మరింత సమాచారం తీసుకురావడం, సముదాయం సహకారంతో ప్రాజెక్టులు రూపకల్పన చేసి, అమలుచేయడం, వికీమీడియన్లను బలపరచడం, తగిన న్యాయపరమైన, సాంకేతికమైన వాతావరణాన్ని కల్పించి, వృద్ధి వంటివి చేయడం ద్వారా ఆంగ్లం, ఇతర భారతీయ భాషల ప్రాజెక్టులు, సముదాయాలు మరింత అభివృద్ధి చేసేందుకు సీఐఎస్ ఎ2కె కృషిచేస్తుంది.




ట్రైన్ ద ట్రైనర్ 2015 కార్యక్రమంలో భాగంగా చర్చల్లో నిమగ్నమైన వివిధ భారతీయ భాషల వికీమీడియన్లు, సుభాశిష్ పాణిగ్రాహి తీసిన ఛాయాచిత్రం



# కేరళ సాహిత్య అకాడమీ, ఐటీ@స్కూల్ ప్రాజెక్టు మరియు స్వతంత్ర మలయాళం కంప్యూటింగ్ -మలయాళ వికీసోర్సు పాఠ్యీకరణ పోటీ

**ప్రదేశం:** కేరళ

**సంస్థల తరహా:** సాహిత్య సంస్థ, స్వేచ్ఛా సాఫ్ట్ వేర్ సంస్థ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థ



മലയാം ഭാഷയുടെ

വ്യാകരണം.

൧. വ്യാകരണമെന്നതു ഭാഷയുടെ ലക്ഷണങ്ങളേ വൎണ്ണിക്കയും അതിനെ മുറപോലെ പ്രയോഗിക്കുന്നതിനുള്ള പ്രമാണങ്ങളെച്ചൊല്ലിത്തരികയും ചെയ്യുന്നതാകുന്നു.

൨. വ്യാകരണത്തിലേ സംഗതിയാകുന്ന ഭാഷ, മനുഷ്യർ തമ്മിൽതന്നിൽതങ്ങളുടെ നിനവുകളെയും ആഗ്രഹങ്ങളെയും അറിയിക്കുന്നതിനുള്ള പ്രധാന വഴിയാകുന്നു.അതിൻറെ ആകൃതി എത്രയും അതിശയികത്തകതായിരികകൊണ്ടു മനുഷ്യ ബുദ്ധിയാൽ ഉണ്ടാകപ്പെട്ടതല്ലെന്നും മനുഷ്യരുടെ സൃഷ്ടികൎത്താവായ ദൈവം തന്നേ അതിൻറെ കാരണൻ ആകുന്നു എന്നും നിശ്ചയിക്കുന്നതിന്നു നല്ല ന്യായമുണ്ടു. ദൈവം ആദ്യ മനുഷ്യക്കു പറവാൻ തക സ്വഭാവത്തെ കൊടുത്തതു കൂടാതെ പറയുന്നതിനുള്ള വാക്കുകളും അവൎക്കു നല്കിയതായിരികെണം.ഒന്നാവത്തെ മനുഷ്യർ ഇപ്രകാരം ദൈവത്താൽ തന്നേ പഠിപ്പിക്കപ്പെട്ടിട്ടു,അവരുടെ മക്കൾ,നമ്മുടെ പൈതങ്ങൾ നമ്മോടു കേട്ടു പഠിക്കുന്നതുപോലെ,അവർ പറയുന്നതു കേട്ടു ഭാഷ വശമായതായിരികെണം.ദൈവത്തിൽനിന്നു ലഭിച്ചതായി നമ്മുടെ ആദ്യ മാതാപിതാക്കന്മാർ സംസാരിച്ചതായ പേച്ചു ഇന്നതായിരുന്നു എന്നു വിദ്വാന്മാർ നിശ്ചയിക്കുന്നില്ല. ആയതു ഹെബ്രായി,സുറിയാനി,സംസ്കൃതം മുതലായ ഭാഷകളിൽ ഒന്നോ,ഇപ്പോൾ നടപ്പില്ലാതെ തീരെ മാഞ്ഞുപോയതിലൊന്നോ,ആയിരിക്കും ബാബേലിൽ വെച്ചുണ്ടായ പേച്ചുകലക്കം വരെയും ആയൊരു ഭാഷയെ ലോകത്തിൽ നടപ്പുണ്ടായിരുന്നുള്ളു. അതിൽപ്പിന്നെ തമ്മിൽത്തമ്മിൽ വ്യത്യാസങ്ങൾ ഏറിയും കുറഞ്ഞുമായിട്ടു

A

1863 నాటి మలయాళ భాషా వ్యాకరణం, పాఠ్యీకరణ పోటీలో భాగంగా దీన్ని పాఠ్యీకరించారు.

## వివరణ:

కేరళ సాహిత్య అకాడమీ, ఐటీ@స్కూల్ ప్రాజెక్టు, స్వతంత్ర మలయాళం కంప్యూటింగ్ లతో మలయాళ వికీసముదాయం, సీఐఎస్ ఎ2కె కలిసి మలయాళ వికీసోర్సు పాఠ్యీకరణ పోటీ నిర్వహించారు. ఈ పోటీలు అటు వ్యక్తులకు, ఇటు స్కూళ్ళకు నిర్వహించారు. వ్యక్తులకు నిర్వహించిన పోటీని వికీసోర్సు ప్రాజెక్టులో భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించారు. పోటీలో పాల్గొన్న స్కూళ్ళలో చాలావరకూ విద్యార్థులు అంతకుముందే వికీసోర్సులో పాఠ్యం టైప్ చేయడం నేర్చుకునివున్నారు. ప్రాజెక్టు మొదటి దశ కోసం కేరళ సాహిత్య అకాడమీ జాబితా చేసిన 55 పుస్తకాలు మలయాళం వికీసోర్సులో పెట్టారు. తర్వాతి దశలో మరిన్ని పుస్తకాలు పెట్టారు. 18 నుంచి 20వ శతాబ్ది తొలినాళ్ళ వరకూ వెలువడ్డ మలయాళ గ్రంథాలు ఇందుకు స్వీకరించారు.

పలు విధాల ప్రచారాల ద్వారా ఈ పోటీని ప్రాచుర్యానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వికీసోర్సులో పుస్తకాలు డిజిటైజ్ చేయడం, ఆమోదించడం వంటివి పోటీ క్రిందకు వస్తాయి. పోటీలో ఎవరెన్ని పేజీలు పూర్తిచేశారో, ఎన్ని బైట్లు చేర్చారు వంటి అనేకాంశాలు గణించి ఫలితాలు వెలువరించారు. ఈ పోటీ విజయవంతంగా నెలరోజుల పాటు కొనసాగింది.

## ఫలితాలు, ప్రయోజనాలు

* మలయాళం వికీసోర్సులో 150 పుస్తకాల నుంచి 12500కి పైగా పేజీల పాఠ్యం చేరింది.
* 140 పాఠశాలల నుంచి 500కి పైగా పాఠశాల విద్యార్థులు పాల్గొని వికీ మార్కప్ కోడ్ పై అవగాహన, పరస్పర సహకార కార్యకలాపాల్లో అనుభవం పొందారు.
* 234 మంది పోటీలోని వ్యక్తిగత విభాగంలో పాల్గొని వికీమీడియన్లు అయ్యారు.
* ప్రసారమాధ్యమాల్లో పోటీ గురించి చేసిన విస్తృత ప్రచారం పోటీకే కాక మలయాళం వికీసోర్సుకు కూడా ప్రాచుర్యం తెచ్చిపెట్టింది.

# హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ -పుస్తక ప్రదర్శనలో స్టాల్ నిర్వహణ, ప్రచారం

ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణా

సంస్థ తరహా: స్వచ్ఛంద సేవా సంస్థ




హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో తెలుగు వికీపీడియా స్టాల్లో వికీపీడియన్లు

## వివరణ

హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో తెలుగు వికీమీడియన్ల నిర్వహణలో తెలుగు వికీపీడియా అవగాహన, ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తెలుగు వికీపీడియా స్టాల్ నెలకొల్పి సందర్శించిన వారికి వికీపీడియా గురించి వివరించి, వారికి ఆసక్తిగా ఉంటే ఖాతా తెరిచి పేరు నమోదుచేశారు.

కార్యక్రమంలో నగరానికి చెందిన పలువురు వికీమీడియన్లు పాల్గొని స్టాల్ నిర్వహణ, ప్రచారంలో కృషిచేశారు. స్టాల్ సందర్శించిన వారిలో పలువురి సందేహాలను వికీమీడియన్లు తీర్చారు. వచ్చినవారికి కరపత్రాలు పంచిపెట్టారు.

కార్యక్రమం ముగియగానే వికీపీడియా అవగాహన సదస్సు నిర్వహించి స్టాల్ లో వికీ గురించి తెలుసుకుని వచ్చిన ఔత్సాహికులను వికీపీడియన్లుగా మలిచే ప్రయత్నం చేశారు.

స్టాల్ ఏర్పాటులో భాగస్వామ్య సంస్థ హైదరాబాద్ బుక్ ఫెయిర్ ట్రస్ట్ సహకరిస్తూ స్టాల్ నెలకొల్పే అవకాశం ఉచితంగా కల్పించింది.

## ఫలితాలు, ప్రయోజనాలు

* దాదాపు 50 వేల మంది తెవికీ స్టాల్ ని సందర్శించారు.
* తెవికీ మౌలిక సమాచారం కలిగిన 20 వేల కరపత్రాలు పంపిణీ చేశారు.
* తెలుగు వికీపీడియాకు తెలుగు పుస్తక ప్రేమికుల్లో విస్తృతమైన ప్రాచుర్యం లభించింది.
* తెలుగు వికీపీడియాలోని పేజీలకు వీక్షణల సంఖ్య పెరిగింది.
* తర్వాతి వారంలో జరిగిన వికీ శిక్షణ శిబిరానికి పుస్తక ప్రదర్శనలో తెలుసుకున్నవారు పలువురు వచ్చి నేర్చుకున్నారు.

# సంప్రదించండి, మాట్లాడుకుందాం

THE CENTRE FOR internet & society
Access To Knowledge

సెంటర్ ఫర్ ఇంటర్నెట్ అండ్ సొసైటీ
యాక్సెస్ టు నాలెడ్జ్ ప్రోగ్రాం,
ధాల్మూర్, రెండవ స్టేజి,
బెంగళూరు,560071

sunil@cis-india.org/
nishant@cis-india.org

facebook.com/cisa2k/

@CISA2K

కాపీహక్కు:సిసి-బై-ఎస్ఎ

నీల్ ఫ్లెచర్, జొనాథన్ కార్డీ, ఆండ్రూ గ్రే, జాన్ కమింగ్స్, ఆండీ మాబెట్, జాన్ బయ్‌ర్నెల కృతిలోని కొంతభాగం అనువాదమై ఉంది.